379) మలహరి

ప॥ అన్నిటాను నీవే వుందువుగాన । యిన్ని నీవు పుట్టించిన వివి నీసొమ్ములే ॥

చ॥ నిలిచినరూపులెల్లా నీగుళ్ళుగా దలతు । మెలగేటిచైతన్యము మిమ్ముగా దలతు ।
యిలలోనిధ్వనులు నీపలుకులుగా దలతు । కలపంచభూతా లుపకరణాలుగా దలతు ॥

చ॥ నారుకొన్నపంటలు నీనైవేద్యాలుగా దలతు । నీరెల్లా నీతీర్థమని నెమ్మి దలతు ।
ధారుణి భోగాలు పూజాద్రవ్యాలుగా దలతు । నేరిచినపనులెల్లా నీలీలలుగా దలతు ॥

చ॥ కాలత్రయము నీగతులుగానే తలతు । చాలి సురల నీయనుచరులగానే తలతు ।
నాలోని శ్రీవేంకటేశ నాతండ్రివని తలతు । తాలిమి నీదేవులని తల్లియని తలతును ॥॥